జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
17th years
జర్నలిస్టులు కావలెను
మీకు రాసే దమ్ముందా...? అయితే రండి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఖాళీలు
- కరీంనగర్ జిల్లా : కరీంనగర్ఆర్ సి,కరీంనగర్ క్రైమ్,కరీంనగర్ టౌన్, తిమ్మాపూర్,మానకొండూర్, వీణవంక,హుజూరాబాద్ టౌన్,చొప్పదండి,గంగాధర,రామడుగు.
- పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి క్రైమ్,పెద్దపల్లి టౌన్,జూలపల్లి,ఎలిగేడు,ఓదెల,కమాన్‌పూర్,పాలకుర్తి,అంతర్గం, 8 ఇన్‌క్లైన్ కాలనీ.
- జగిత్యాల జిల్లా : ఇబ్రహీంపట్నం,మేడిపల్లి,పెగడపల్లి,మల్యాల,ధర్మపురి ఆర్ సి.
- సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల ఆర్ సి,తంగళ్‌పల్లి,ముస్తాబాద్,ఎల్లారెడ్డిపేట్,వీరన్నపల్లి చందుర్తి,బోయినపల్లి.

సంప్రదించగలరు : 90005 05038 రఫీ - బ్యూరో ఇంచార్జ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, ఫిబ్రవరి 16, 2024 పేజీలు 8



# ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

2లో..

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

# బీఆర్ఎస్ పాలనలో వెనుకబాటుకు గురైన వేములవాడ

- దేవస్థాన అభివృద్ధికి ఏటా 100 కోట్ల హామీ మరిచారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే రూ. 20 కోట్ల విడుదల
- వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సమస్యలపై అసెంబ్లీలో 'ఆది' గళం



వేములవాడ, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): వేములవాడ నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గురువారం జరిగిన అసెంబ్లీలో సమావేశాల్లో తన గళం వినిపించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో వేముల వాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. సాగునీటి రంగంలో ఆనాటి స్పీకర్ శ్రీపాద రావు పేరు మీద శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజి 2 ,ఫేజ్ 1 పనులకు దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 1737 కోట్లు మంజూరు చేయగా, వాటిలో మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే వేములవాడ నియోజకవర్గం సుమారు 43 వేల ఎకరాల పైచిలుకు సాగునీరు పంట పొలాలకు అందుతుందని తెలిపారు. కథలాపూర్,భీమారం,మేడిపల్లి మండలాల ప్రజలకు సాగు, త్రాగునీరుకు ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కుడి,ఎడమ కాలువలకు 2018 సంవత్సరంలో గత ప్రభుత్వం హయాంలో శంకుస్థాపనకే పరిమితమైందన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ చెరువును పిసిసి హోదాలో సందర్శించిన వారిగా వేములవాడ నియోజకవర్గ ప్రాంత ప్రజలకు సూరమ్మ చెరువు రిజర్వాయర్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని మొన్న జరిగిన రివ్యూలో ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించడం జరిగిందని, నిధుల విడుదలకు హామీ ఇచ్చారని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని మరిపెల్లి రిజర్వాయర్,లచ్చంపేట రిజర్వాయర్,నూకలమర్రి గ్రామంలోని లొంక చెరువు,ఆసిరెడ్డి పల్లె గ్రామంలోని కొత్తచెరువు, సనుగుల గ్రామంలోని ఎర్ర చెరువు పటేల్ చెరువులను నీటితో నింపడానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. రుద్రంగి మండల లోని నాగారం చెరువు రిజర్వాయర్ లోకి వెళ్లే కాలువల పైన బ్రిడ్జిలు లేకపోవడంతో రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వీలైనంత త్వరలో నాగారం చెరువు కాలువపై బ్రిడ్జిల నిర్మాణంతో పాటు, అచ్చయ్య కుంట కాల్వ మరమ్మత్తులు చేయవలసిందిగా

మిగతా 2లో..



## నేతన్న యాప్ పై అవగాహన కల్పించాలి

మార్టిగేజీ, సెక్యూరిటి లేకుండా ముద్ర రుణాలు : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): చేనేత కార్మికుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన టి నేతన్న యాప్ గురించిన సంపూర్ణ అవగాహన నెత కార్మికులకు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత మరియు జౌళి

మిగతా 2లో..

## కాళేశ్వరం, క్రిష్ణా నీటి వాటాల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బహిరంగ మిత్రులే

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



వేములవాడ, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన తొలిదశ ప్రజాహిత యాత్ర విజయవంతంగా ముగిసింది. కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేడిపల్లి వద్ద ప్రారంభించిన ప్రజాహిత యాత్ర గురువారం మధ్యాహ్నం రాజన్న

మిగతా 2లో..



## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 15: జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా జూలపల్లి మండలం కుమ్మరికుంట వద్ద గల డీ- 83 కాల్వ ఎస్కేప్, ధర్మారం మండలంలోని మల్లాపూర్ వద్ద డీ 83 కాల్వ, హుస్సేన్ మియా వాగు రోడ్డు క్రాసింగ్ , చొప్పదండిలోని రేవెల్ల కాకతీయ కెనాల్ 116.2 కిలో మీటర్ వద్ద డీ 83 ఆఫ్ టేక్ సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతులకు సాగునీటి విడుదల అంశంలో అందించిన సమాచారం ప్రకారం కట్టుదిట్టంగా ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి వృధా కాకుండా సమర్ధవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఎస్ఈ నీటి పారుదల శాఖ సత్యరాజ్ చంద్ర, ఈఈ నీటి పారుదల శాఖ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ నీటిపారుదల శాఖ పెద్దపల్లి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జీవితంపై విరక్తితో
## పురుగుల మందు తాగి వివాహిత మృతి



జమ్మికుంట, ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి): గ్రామంలోని ఇరుగు పొరుగువారి జీవితం వలే తను ఆరోగ్యంగా ఉండడం లేదని జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.. మృతురాలి తల్లి షేక్ హైదర్ బీ, వీణవంక ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపిన కథనం ప్రకారం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ నజీర భర్త సయ్యద్ వలి 20 సంవత్సరాల యువతి బుధవారం ఉదయము సుమారు 7 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో మానసికంగా స్థితి బాగులేక, తను అందరి లాగా ఆరోగ్యంగా ఎందుకు లేన ని జీవితంపై విరక్తి చెంది ఎదో పురుగుల మందు త్రాగగా గమనించిన ఇరుగు పొరుగు వారు చికిత్స గురించి జమ్మి కుంట లోని విజయ సాయి ఆసుపత్రి లో చేర్పించగా చికిత్సా పొందుతూ గురువారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటల కు చనిపోయిందని తెలిపారు.. మృతురాలికి గత ఏడు నెలల క్రితం వివాహం కాగా భర్త సయ్యద్ వలి వివాహమైన రెండు నెలలకే జీవన ఉపాధి కోసం దుబాయ్ వెళ్లినట్లు తల్లి తెలిపారు..మృతురాలి తల్లి షేక్ హైదర్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్ఐ వంశీకృష్ణ, తెలిపారు.

### అక్రమ ఇసుక రవాణా చేస్తున్న
## ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు

జమ్మికుంట, ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి): వీణవంక మండల ఫరిది లోని గ్రామాలలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు బుధవారం ఉదయం చల్లూర్ నుండి మల్లారెడ్డిపల్లి కి వెళుతుండగా చల్లూర్ గ్రామ శివారులోకి ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 01 ఈ హెచ్ 3962 ఇసుకతో లోడ్ తో రాగా అట్టి ట్రాక్టర్ డ్రైవరును అనుమతి పత్రాలను అడగగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో మల్లారెడ్డి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ మేకల శ్రీనివాస్ రెడ్డి పైన కేసు నమోదు చేసామని వీణవంక ఎస్సె వంశీకృష్ణ తెలిపారు.. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుకే రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని అన్నారు

### బీఆర్ఎస్ పాలనలో
# వెనుకబాటుకు గురైన వేములవాడ

మొదటిపేజీ తరువాయి..

కోరారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని రాళ్ళవాగు ప్రాజెక్టు కింద వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో సుమారు 3500ఎకరాలకు సాగునీరు అందించే కాలువలు వర్షాకాలంలో తెగిపోవడం వల్ల రైతులకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు వీలైనంత త్వరగా కాలువల మరమ్మతులు చేయవలసిందిగా కోరారు. గత వర్షాకాలంలో వరదల వల్ల తెగిపోయిన కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో కొత్తచెరువు, రాజలింగంపేట గ్రామంలో గోవిందరాజుల చెరువు, బొమ్మన ప్రాజెక్టుకు మరమ్మతులు, చింతకుంట రాజారాం తండా, దుంపేట గ్రామాల్లో తెగిపోయిన చెరువులకు మరమత్తుల కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం వేములవాడ దేవస్థాన అభివృద్ధికి ఏటా 100 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి మర్చిపోయిందని అన్నారు. వేములవాడ దేవస్థానం అభివృద్ధికి విటిడిఎ ద్వారా గత ముఖ్యమంత్రి వీటీడీఏ చైర్మన్ హోదాలో కనీసం ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించ లేదు అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన వీటీడీఏ సమావేశం ఏర్పాటు చేసి 20 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. గుడి చెరువులో మురికి నీరు కలవకుండా నూతన కాలువ నిర్మాణానికి ఎస్టిపి నిధులను విడుదల చేయాలని కోరారు వేములవాడ పట్టణంలో మూల వాగుపై గత ఏడు సంవత్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతూనే ఉందని, ట్రాఫిక్ కష్టాలు తీరడానికి తిప్పాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి, తిప్పాపూర్ నుండి గుడి ముందర వరకు రోడ్డు వెడల్పు చేయడానికి అవసరమైన 35 కోట్ల నిధులను విడుదల చేయాలని కోరారు. వేములవాడ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది లేరని, డాక్టర్లను స్టాఫ్ నర్స్ లను, సరిపడా సిబ్బందిని నియమించాలని కోరారు. ముంపు గ్రామాల ప్రజలకు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కింద 5 లక్షల 4 వేలు ఇస్తానని హామీ ఇచ్చి మొండి చేయి చూపెట్టారని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కింద పరిహారంతో పాటు, వారికి సరైన ఉపాధి లభించేలా పరిశ్రమ లను ఏర్పాటు చేయాలని కోరారు. వేములవాడ నియోజకవర్గంలో రోడ్లు, బిడ్జిల సమస్య ప్రధానంగా ఉందన్నారు. మేడిపల్లి,భీమారం,చందుర్తి మండల ప్రజలకు ఎంతో ఉపయోగపడే మోత్కరావుపేట్ -చందుర్తి రోడ్డుకు అటవి శాఖ అనుమతులు కల్పిస్తూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కొనరావుపేట్ మండల పరిధిలోని మూలవాగు,పెంటి వాగులపై బావుసాయిపేట-వెంకట్రావుపేట్, మామిడిపల్లి- నిజామాబాద్, వట్టిమల్ల-నిమ్మపల్లి,సిరిసిల్ల నుండి సీరికొండ వెళ్లే రహదారి వెంకట్రావుపేట వద్ద, వేములవాడ నుండి సిరికొండ వెళ్లే బ్రిడ్జి గొల్లపల్లి వద్ద బ్రిడ్జిల నిర్మాణానికి నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కరీంనగర్ నుంచి వేములవాడకు వచ్చే ప్రధాన రహదారిని కొదురుపాక నుంచి నందికమన్ వరకు 4 వరుసలు రహదారిగా పూర్తి చేయాలని కోరారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు వేములవాడ నుంచి చందుర్తి,రుద్రంగి కథలాపూర్ ,కోరుట్ల కి గల ప్రధాన రహదారిని 4వరుసల రహదారిగా పూర్తి చేయడానికి ఆర్ అండ్ బి నుంచి నిధులు విడుదల చేయాలని కోరారు. వేములవాడ పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నియోజకవర్గంలో పాలిటెక్నిక్,ఐటిఐ కళాశాలలను నెలకొల్పాలని కోరారు. మేడిపల్లి,భీమారం మండలాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేయాలని కోరారు.

# నేతన్న యాప్‌పై అవగాహన కల్పించాలి

మొదటిపేజీ తరువాయి..

శాఖ ఆధ్వర్యంలో నేతన్న చేనేత, మరమగ్గల కార్మికులు అనుబంధ కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేత, పవర్లూమ్ కార్మికుల కొరకు ప్రభుత్వాం అందిస్తున్న వివిధ పథకాల రాయితీ కొరకు ఈ యాప్ ను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఈ యాప్ గురించిన సంపూర్ణ సమాచారాన్ని అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని అన్నారు. చేనేత కార్మికుల ద్వారా తయారు చేయబడిన టవల్స్, కర్టన్స్ వంటి వాటిని తీసుకురావాలని వాటి ఆధారంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలల్లో వినియోగించాల్సిందిగా సూచినలు ఇవ్వనున్నట్లు , అదేవిధంగా వాటి మార్కెటింగ్ కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఒకే విధమైన ఉత్పత్తులను కాకుండా మారుతున్న పరిస్థి





తులకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులలో మార్పులు తీసుకురావాలని ఆమె సూచించారు. మూలధన అవసరల కొరకు చేనేత ముద్ర లోన్స్ ద్వారా గరిష్టంగా 5 లక్షల రుణాన్ని 25 శాతం మార్జిన్ మని సబ్సిడీ, గరిష్టంగా 10వేల యంఓటి ఇవ్వడంతో పాటు ప్రగతి ఆధారంగా 6 నుండి 7 ఏడు శాతం వరకు వడ్డీని రాయితిని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ఏ బ్యాంకు కూడా ముద్ర లోన్స్ పై మార్టిగేజిని అడగవని ఎక్కడైనా ముద్ర లోన్స్ పై మార్టికేజీ, సెక్యూరిటి అడిగినట్లయితే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.టి నేతన్న యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలను వారంలోగా పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. రీజనల్ డిప్యూటి డైరెక్టర్ వి. అశోక్ రావు, సహాయ సంచాలకులు ఎస్. ఎస్. చరణ్, డియంఓ టెస్కో వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పిఐసి కోర్కల్ చేనత సహాకార సంఘం, రాంచంద్రం పిఐసి ఉటూరు చేనేత సహాకార సంఘం, చేనేత సహాకార సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం, క్రిష్ణా నీటి వాటాల విషయంలో
# బీఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి..

సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ముగిసింది. సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 13 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో ఈ యాత్ర కొనసాగింది. మొత్తం 81 గ్రామాల్లో ప్రజాహిత యాత్ర విజయవంతంగా ముగిసింది. గ్రామాల్లో , మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీల్లో బండి సంజయ్ పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాకు చేసిన అభివృద్ధిని, వెచ్చించిన నిధులను పూర్తి వివరాలతో సహా ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లోనూ వీటికి సంబంధించి నిధుల వివరాలతో పోస్టర్లను అంటించారు. అనంతరం బండి సంజయ్ మీడియా సమావేశం లో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. కాళేశ్వరం, క్రిష్ణా నీటి వాటాల విషయంలో రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయని అడుగడుగునా ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ సహా బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని, వారి ఆస్తులను ఎందుకు జప్తు చేయలేదో అడుగడుగునా నిలదీశారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ వైఫల్యాలను సైతం పదేపదే ఎండగట్టారు.మెడమీద తలకాయ ఉన్నోడెవ్వరూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని, ఆ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదని చెప్పారు. దేశవ్యాప్తంగా 400 సీట్లు బీజేపీకి రాబోతున్నాయని, ఒక్కసీటు రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారని తెలుసుకున్న కేసీఆర్ పొత్తు పేరుతో డ్రామాలాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ బహిరంగ మిత్రులేనని, గతంలోనూ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్ధిని ఓడించేందుకు కుట్ర చేశాయన్నారు.

### కబడ్డీ క్యాంపులో
## బాలికల జట్టుకు డ్రెస్సుల పంపిణీ



వేములవాడ, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): ఈ నెల 16, 17, 18 తేదీలలో సూర్యాపేటలో జరిగే 33వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జట్టుకు వేములవాడ శ్రీ ఆంజనేయ ఆటో మొబైల్ ముస్కు తిరుపతి రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, లయ యూత్ క్లబ్ చెక్కపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ క్యాంపు ముగిసిన సందర్భంగా గురువారం క్రీడాకారులకు డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోషియేషన్ ఉపాధ్యక్షులు చొప్పరి మల్లేశం, బొడ్డు రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి, లయ యూత్ క్లబ్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, చెక్కపల్లి సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గీస శ్రీనివాస్, అడ్డిగ శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల వెంకటేష్, నేరెళ్ల శ్రావణ్ మెతుకు సంపత్ రెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.




## 19న మంథని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

**పాల్గొననున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

మంథని, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 19న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ సంబంధించి మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలో, మంథని డివిజన్ కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## భారత్ బంద్ కు సమతా సైనిక దళ్ సంపూర్ణ మద్దతు



జ్యోతినగర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 15 : కేంద్ర ప్రభుత్వం రైతులకు, రైతు కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొని వచ్చి దేశంలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని, ప్రజలు, రైతులు కార్మికులు సంఘటితంగా పోరాడి రైతు చట్టాల్ని కాపాడుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న చేపట్టిన భారత్ బంద్ కు తెలంగాణ సమతా సైనిక దళ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, పెట్టిన పెట్టుబడులు రాక , రైతులు అప్పుల పాలై, కుటుంబాలను పోషించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16 న జరిగే భారత్ బంద్ కు కార్మికులు, రైతులు, వ్యాపారస్తులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

### ఖో-ఖో క్రీడలో

## నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి-15: ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ గ్రామంలో ఖేలో ఇండియా సెంటర్ ( ఖో-ఖో గేమ్) మంజూరు అయిందని, దీనిని తెలంగాణ క్రీడా ప్రాంగణం సుల్తానాబాద్ (మినీ స్టేడియం) గ్రౌండ్ లో గెల్లు మధుకర్ యాదవ్ అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుని ఆధ్వర్యం లో శిక్షణా శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన బాల, బాలికలు తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో గెల్లు మధుకర్ యాదవ్ సెల్ నెంబర్ 7995078488 ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాడికి భ్రష్టు పట్టించే రాజకీయాలు తగదు

**ఉద్యమ నాయకుడు పొన్నంపై పిచ్చిపిచ్చిగా వాగుతే సహించం టిపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్**




హుజురాబాద్,ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి): రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత చిల్లర మాటలు మాట్లాడుతూ చిల్లర ఆరోపణలు చేస్తూ పిచ్చిపిచ్చిగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు.. హుజరాబాద్ పట్టణంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటినుంచి అవాకులు చెవాకులు పేలుతూ ఎవరిని లెక్కచేయకుండా అజ్ఞానంతో మాట్లాడుతున్నారని అన్నారు.. నీ నోటి దూలే నిన్ను రాజకీయంగా పతనం చేస్తుందని,నీ మాటలు చేతలు రాజకీయాలను భ్రష్టు పట్టించే విధంగా ఉన్నాయని అన్నారు.. మిడి మిడి జ్ఞానంతో అజ్ఞానిలా మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేసే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు అని అన్నారు.. విద్యార్థి దశ నుండి ఉద్యమ నాయకుడిగా మొదలైన ప్రస్థానం నుండి వివిధ పదవులను అధిరోహించి ఆ పదవులకే వన్నె తెచ్చి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సొంత పార్టీ అని కూడా చూడకుండా తెలంగాణ ప్రజల అభీష్టమే శిరోధార్యం అని భావించి ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి పొన్నం ప్రభాకర్ యొక్క కాలి గోటికి కూడా సరిపోని ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి అని అన్నారు..గెలిస్తే జైత్రయాత్రకు వస్తా ఓడితే నా శవయాత్రకు రండి అని భార్య చిన్న పిల్లలతో ప్రచారం చేయించి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యే గా గెలిచి సమర్ధించుకుంటున్నవు అంటే నీకన్న దిగజారిన నాయకుడు ఇంకొకడు లేడు అని అన్నారు. ఇవ్వాళ కెసిఆర్ మెప్పుకోసం పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చూస్తూ ఊరుకొం అని, హుజురాబాద్ ప్రజలు నీ ప్రవర్తనను చూసి ఇప్పుడు బాధపడుతున్నారు అని అన్నారు.. సింహంలా పోరాడి గెలిచాను అని హుజూరాబాద్ ప్రజలతో చెప్పగలవా కౌశిక్ రెడ్డి లాంటి ఉద్యమ ద్రోహులతో ఉద్యమకారులను తిట్టించి కెసిఆర్ శునకానందం పొందుతున్నారు కానీ తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో పోటీ చేసిన గెలిపించుకుంటారని, నీలాంటి షార్ట్ టెంపర్ సైకో నాయకులను ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతారు.. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని నీకు అయ్యో పాపం అని గెలిపించిన హుజురాబాద్ ప్రజల అభీష్టం మేరకు హుందాగా ప్రవర్తించాలని లేకపోతే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు అన్నారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబాసి బాబు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బత్తిని రవీందర్ గౌడ్, ముక్క రమేష్, జంగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

**యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్**



హుజూరాబాద్, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి: మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యల చేస్తే ఊరుకునేలేదని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్ హెచ్చరించారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే స్థాయి పాడి కౌశిక్ రెడ్డి కి లేదని అన్నారు. ఉద్యమ ద్రోహి అయిన నువ్వు ఉద్యమ నాయకులపై విమర్శలు చెయ్యడం సిగ్గు చేటని అన్నారు. భార్య, కూతురుతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి గెలిచిన నీకు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే అర్హత లేదని అన్నారు. దమ్ముంటే రాజీనామా చేసి మీ భార్య బిడ్డల ను అడ్డం పెట్టుకోకుండా గెలిచి చూపించాలని డిమాండ్ చేశారు. మానుకోట ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన నీచపు చరిత్ర నీదని అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలను దోచుకున్న చరిత్ర నీది కాదని ఆయన ప్రశ్నించారు. చిల్లర మాటలు, చిల్లర రాజకీయాలు చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే నియోజకవర్గంలో తిరుగానిచ్చేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నానాజీ, కార్యదర్శి శంకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, కార్యదర్శి సాయి, విష్ణువర్ధన్, రత్నాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు లావణ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్సర్, సీనియర్ నాయకులు కోలిపాక శంకర్, రమేష్, కిరణ్ రెడ్డి, ఐలయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాఘవేంద్ర, తిరుపతి, నాగరాజు, ఎండి చాంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల జన గణ తీర్మానం బీసీల అభ్యున్నతికి నాంది

**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు**

కరీంనగర్, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న బీసీ కుల గణన తీర్మానం బీసీల అభ్యున్నతికి నాందిగా పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మొదటి బడ్జెట్ కేటాయింపులోనే ఎనిమిది వేల కోట్లు కేటాయించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానం చేయడం వెనుక అపార కృషి చేసిన తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పక్షాన పులి ఆంజనేయులు గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మాత్తులు పొన్నం ప్రభాకర్ లకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీసీల యొక్క అభ్యున్నతికి కాంగ్రెస్ బంగారు బాటలు వేస్తుందని, కేవలం కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. దీనికి తోడు గతంలో పార్లమెంటులో తెలంగాణ గొంతు విప్పిన పొన్నం ప్రభాకర్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడం మరింత కలిసి వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసెంబ్లీలో ఏవిధంగా కాంగ్రెస్ పార్టీని అధిక అధికారంలోకి తీసుకొచ్చారో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి కేంద్రంలో అధికారం తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురమళ్ళ శ్రీనివాస్, కరీంనగర్ నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజ్, బానోతు శ్రావన్ నాయక్, అనిల్ కుమార్ కొరివి అరుణ్ కుమార్, పురం రాజేశం,అబ్దుల్ రెహమాన్ మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్నత్రాన హుస్సేన్, కామ్ రెడ్డి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, ధను సింగ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ వైస్ చైర్మన్ దేవన్న గుండ మల్లేష్ రమేష్ మల్లికార్జున్ శ్రీనివాస్ రెడ్డి స్వప్న సిరిపురం నాగరాజ్ మాలోతు మహాలక్ష్మి వంగల విద్యాసాగర్ ఎలగందుల మల్లేశం, కుంభల రాజ్ కుమార్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## అందరూ అభిమానించే వ్యక్తి జబ్బార్ ఖాన్

రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) : అందరూ అభిమానించే వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ అని సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు కన్నాల వాస్తవ్యుడు ఖాలిక్ అన్నారు. జబ్బర్ ఖాన్ కు ఇటీవలే ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ అకాడమీ వారు 2024 ఉత్తమ విలేకరిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. దీంతో గుండారం గ్రామంలో పాలకుర్తి మండలం కన్నాల గ్రామం చెందిన మైనార్టీలు జబ్బార్ ఖాన్ ను పూలమాల వేసి స్వీట్ తినిపించి షాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాలిక్ మాట్లాడుతూ జబ్బార్ ఖాన్ ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని 30 సంవత్సరాల పాత్రికేయ వృత్తిలో అందరికీ కలుపుగోలుగా ఉండే వ్యక్తి జబ్బార్ ఖాన్ అని అన్నారు. ప్రేమతో పిలిచే జబ్బర్ ఖాన్ ప్రజలకు మరింత సేవ చేయాలని ఖలిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ మాజీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ సాబీర్ భాష మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు డిష్ ఖదీర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 19న జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

పెద్దపల్లి, ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -15: ఫిబ్రవరి 19న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ సంబంధించి మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలో, మంథని డివిజన్ కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### మంత్రి చొరవతోనే గ్రామంలో
## మినీ గ్రంథాలయం ఏర్పాటు

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ లావణ్య**



రామగిరి, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే ముస్త్యాల గ్రామంలో మినీ గ్రంథాలయం ఏర్పాటు సాధ్యమైందని, గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు తెలిపారు. గ్రామంలో పౌర పఠాన మందిరాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబునీ ఇటీవల విజ్ఞప్తి చేయగా అందుకు సంబంధించి గురువారం ఉత్తర్వులు జారీ కావడం పట్ల ఆమె మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్త్యాల గ్రామాములో నిరుద్యోగ యువతీ యువకుల కోసం, విద్యార్తిని విద్యార్థుల కోసం, గ్రామా ప్రజల కోసం పౌర పఠాన మందిరాన్ని అతి త్వరలో ఏర్పాటు చేసుకొని మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ప్రారంభించుకుందాం అని ఈ సందర్భంగా ఆమే గ్రామ ప్రజలకు తెలిపారు.

### ఆలయంలో
## మండప నిర్మాణానికి గ్రానైట్ అందజేత

శంకరపట్నం జనవరి 15 (ప్రజాజ్యోతి) మండలంలోని మొలంగూరు గ్రామం, కన్నాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో చారిత్రాత్మక కిల్లా పక్కన కాకతీయుల నాటి వీరభద్ర స్వామి పునర్నిర్మాణంలో నూతనంగా నిర్మాణం అవుతన్న ఆలయంలో మండప నిర్మాణానికి రూ.30,000లు విలువ గలిగిన చలువ రాయిని గ్రామానికి చెందిన నాంపల్లి రాజు ఆలయ చైర్మన్ పుల్లూరి వీరేశం ఆధ్వర్యంలో అందజేశానని తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి వీరభద్ర స్వామి ఆలయ పునర్నిర్మానానికి సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు సహాయం అందినందించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గంగాధర్, చైర్మన్ వీరేశం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మితే సహించను

**బల్మూరి పేరుతో వసూళ్లకు తెర**
**ఎమ్మెల్సీ మా వాడే..అని బెదిరింపులు**
**విషయం తెలిసి స్పందించిన**
**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**



జమ్మికుంట, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ నాకు సన్నిహితులు ఆత్మీయులు అని నూతన ఎమ్మెల్సీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఇతర నాయకులు తన పేరు చెప్పి చిల్లర పనులు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, ఎవరైనా తన పేరు చెప్పి పార్టీ సంక్షేమం కోసమని లేక మరి ఏదైనా కార్యక్రమం ఉన్నదని వస్తు రూపేనా డబ్బు రూపేనా ఇవ్వాలని అడిగితే ప్రజలు ఇవ్వకూడదని అన్నారు.. అలా ఏ నాయకులైన తన పేరు చెప్పి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తూ ఏదో ఒక రకంగా డబ్బులను వసూలు చేసేటువంటి విధానాన్ని తను ప్రోత్సహించనని అలా ఎవరైనా అడిగితే నాకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గం లో కొంతమంది తన పేరు చెప్పి ఎమ్మెల్సీ పంపించారని ఎమ్మెల్సీ మావాడేనని వివిధ రకాల కార్యక్రమాలు చేసినట్లు నా దృష్టికి వచ్చిందని అవి నిరూపణ అయితే మాత్రం కచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని దయచేసి కాంగ్రెస్ కార్యకర్తలు నా అభిమానులు ఎవరు కూడా ఇలాంటి పనులు చేయరని అనుకుంటున్నని, ఎవరైనా అలా చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. తాను గత మూడు సంవత్సరాలగా హుజరాబాద్ నియోజకవర్గం సత్సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా ప్రజా సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉన్నానని ఇప్పటివరకు ఎవరి దగ్గర ఎలాంటి మచ్చ లేకుండా ప్రజల ఆశీస్సులతో ఇంత వాడిని అయ్యానని తన పేరును చెడగొట్టే పరిస్థితి ఎవరు తీసుకురావద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు. వీలైతే ప్రజలకు సహాయం చేద్దాం తప్ప వారికి నష్టం చేసే పనులు ఎవరు చేయకూడదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# సమ్మె నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలి

**ఒక్కరోజు సమ్మెతో సంస్థకు 85 కోట్ల నష్టం**
**కార్మికులకు 18 కోట్ల వేతనాల నష్టం**
**విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఆటంకం కలగకుండా చూడాలి**
**ఏ పీ ఏ జీఎం కే. వెంకటేశ్వర్లు**

రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) : నేడు కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఒక్క రోజు దేశవ్యాప్త టోకెన్ సమ్మె నేపథ్యంలో జీఎం కార్యాలయంలో గురువారం వివిధ గనులు విభాగాల అధిపతులు, అధికారులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, రామగుండం-3 ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా సెక్యూరిటీ విభాగం మరియు పోలీస్ సిబ్బంది వారి సహకారంతో విధులకు హాజరు అయ్యే ఉద్యోగులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా సంబంధిత గని, విభాగాలకు సంబంధించిన సూపర్వైజర్లు మరియు వివిధ కార్మిక సంఘ నాయకులతో మాట్లాడి ఉద్యోగులకు సమ్మె వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి ఉద్యోగులు విధులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని, అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుండి లాభాల బోనస్, పి.ఎల్.ఆర్. బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నది తెలియజేశారు. అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 47 రోజులలో నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఇంజినీర్ పీ.ఎలీషా, ఎస్వోటు.జీఎం జీ.రఘు పతి, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, డి .జీ.ఎం. ఐ ఈ డి కే.చంద్ర శేఖర్,సివిల్ డి.జీ.ఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్,ఎం. నాగరాజు లతో పాటు వివిధ గనుల అధికారులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ గా రుద్ర సంతోష్ కుమార్

**కాంగ్రెస్ కార్యకర్తలు, బిసి నాయకులు, అభిమానుల హర్షం**
**కరీంనగర్ ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్న రుద్ర సంతోష్ తాజా పరిణామాలతో**
**జిల్లాలో వేడెక్కిన రాజకీయాలు**

కరీంనగర్, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ గా రుద్ర సంతోష్ కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఢిల్లీ స్థాయిలో జరిగిన 18 రాష్ట్రాల జాతీయ సదస్సులో రుద్ర సంతోష్ కుమార్ ఇచ్చిన ప్రెజెంటేషన్ కు, పని తీరుకు మెచ్చిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ రుద్ర సంతోష్ కు ఈ అవకాశం కల్పించినట్లు సమాచారం. రుద్ర సంతోష్ కుమార్ గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసిసి వార్ రూమ్ తెలంగాణ నుండి ఇంచార్జిగా వ్యవహరించారు. రుద్ర సంతోష్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తుండగా, ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ అవకాశం రావడంతో రాబోవు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఒక్కసారిగా జిల్లాలో పరిణామాలు మళ్ళీ వేడెక్కాయి. బిసిలకు హక్కుల కోసం, బిసి గణన కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ అంకితభావంతో పనిచేసే రుద్ర సంతోష్ కుమార్ కు ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ అవకాశం రావడంపై, వారి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిసి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీనుబాబు

మంథని, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురువారం పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంథని పట్టణంలోని సువర్ణ రాము కల్పన కుమారుల ఉపనయనం కార్యక్రమానికి హాజరయ్యారు. మంథని యూత్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖానాపూర్ మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## అందరూ అభిమానించే వ్యక్తి జబ్బార్ ఖాన్

రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) : అందరూ అభిమానించే వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ అని సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు కన్నాల వాస్తవ్యుడు ఖాలిక్ అన్నారు. జబ్బర్ ఖాన్ కు ఇటీవలే ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ అకాడమీ వారు 2024 ఉత్తమ విలేకరిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. దీంతో గుండారం గ్రామంలో పాలకుర్తి మండలం కన్నాల గ్రామం చెందిన మైనార్టీలు జబ్బార్ ఖాన్ ను పూలమాల వేసి స్వీట్ తినిపించి షాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాలిక్ మాట్లాడుతూ జబ్బార్ ఖాన్ ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని 30 సంవత్సరాల పాత్రికేయ వృత్తిలో అందరికీ కలుపుగోలుగా ఉండే వ్యక్తి జబ్బార్ ఖాన్ అని అన్నారు. ప్రేమతో పిలిచే జబ్బర్ ఖాన్ ప్రజలకు మరింత సేవ చేయాలని ఖలిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ మాజీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ సాబీర్ భాష మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు డిష్ ఖదీర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిటెక్ సౌత్ 2024 ఎగ్జిబిషన్ కు ఆహ్వానం

**పెపల్లి జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆదిరెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి –15: ఫిబ్రవరి 16 నుండి 18 వరకు హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రిటెక్ సౌత్ –2024 ఎగ్జిబిషన్, సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమాన్ని రైతులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ.) ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని రైతులకు పరిచయం చేయడానికి సదస్సు నిర్వహిస్తున్నట్లు అగ్రిటెక్ సౌత్–2024 లో వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశు సంరక్షణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పావన సంస్థలు, అగ్రి స్టార్టప్ ల గురించి చర్చలు జరుగుతాయని, సంస్థల సాంకేతిక అభివృద్ధి ప్రదర్శన ఎగ్జిబిషన్లో ఉంటుందని తెలిపారు.విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ పరికరాలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత లపై రెండు రోజులపాటు కాన్ఫరెన్స్ సెషన్స్ ఉంటాయని, అగ్రిటెక్ సౌత్ 2024 సందర్శించడానికి రైతులను సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకుని జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో రైతులు సందర్శించాలని, మరిన్ని వివరాల కోసం డానియల్ జార్జ్ సెల్ : 9849114758, ప్రణీత సెల్ 9849470365 లను సంప్రదించాలని ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ కాంగ్రెస్ నేతల నివాళి

హైదరాబాద్, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): హైదరాబాద్ పట్టణంలోని బంజారాహిల్స్ లో గల బంజారా భవన్ లో 285వ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గిరిజన ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్రనాయక్, షబ్బీ అలీ, మాజీ హోంశాఖ మంత్రి జానా రెడ్డి, ఎమ్మెల్సీ రాములు నాయక్, నుసవత్ భాస్కర్ పాల్గొని, సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాలర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సేవాలాల్ జయంతి కోసం రావడం లంబాడ గిరిజనులకు ఇచ్చిన గౌరవంగా ఫిబ్రవరి 15న ఆప్షన్ హాలిడే ప్రకటించినందుకు లంబాడ, బంజారాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా



# ధైర్యంగా ముందుకు వస్తేనే
# వేధింపుల నుండి బయటపడగలరు

**సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**
**గంజాయి లాంటి మతుపదార్థాల కు దూరంగా ఉండాలి.**
**గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ఆవరణలో విద్యార్థినిలతో ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**





గంభీరావుపేట ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి): గురువారం రోజున గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ఆవరణలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ,మహిళల రక్షణ చట్టాల గురించి ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై ,సోషల్ మీడియా, సైబర్ నేరాలు, గంజాయిలపై ఏర్పటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని,విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని, ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు.జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.విద్యార్థులు సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు పంపే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు.సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ రామ్మోహన్ , షీ టీం ఏ.ఎస్.ఐ ప్రమీల సిబ్బంది ప్రియాంక, రమదేవి,శ్రీధర్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని ఆటో ప్రచారం

**కార్మికుల హక్కులకై బంద్ కి మద్దతు**
**ఇంటిఇంటికి కరపత్రాల పంపిణీ**
**మండల ఉపాధ్యక్షులు రేనుకుంట్ల సారయ్య**







జమ్మికుంట, ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి): తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ మండల ఉపాధ్యక్షులు రేనుకుంట్ల సారయ్య ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాలలో ఆటో ప్రచారం నిర్వహించి ఇంటింటికి కరపత్రం పంపిణీ చేయడం చేశారు.. ఈ సందర్భంగా పెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జంభూకం వెంకన్న,మండల ఉపాధ్యక్షులు రేనుకుంట్ల సారయ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టం రక్షించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడు రద్దు చేయాలని, 1998 యాక్ట్ ప్రకారం నిధులను సమర్ధంగా వసూలు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు.. ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సేస్స్ యాక్ట్ ను 2020లో సవరణ చేయటం వల్ల కార్మిక సంక్షేమ నిధి గండి పడింది అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక ప్రభుత్వాలు మోసపూరిత వైఖరిని ప్రదర్శించాయి.బీజేపీ అధికారంలోకి వచ్చాక 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది.దీనివల్ల కార్మిక హక్కులు బలహీనం చేశారు.కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించడానికి భవన నిర్మాణ కార్మికుల్లో గురువారం మండలం మొత్తం ఆటోలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి కరపత్రం పంపిణీ చేశామని తెలియజేశారు. శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో జరిగే భారీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజానికాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉడుత కనకయ్య, అడెం శ్రీనివాస్,జంభికం నరేష్,చిలుక రవి,గుడ్ల మొగిలి, బొయిని సారయ్య, శ్యామ్ సుందర్, బోగం రజవెరు,గడసిరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని లక్ష్మీ నగర్
# వ్యాపార కూడళ్ల రోడ్ల పనులను త్వరలో ప్రారంభిస్తాం

**హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం**

గోదావరిఖని, ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి) గోదావరిఖని లక్ష్మీ నగర్ ,కళ్యాణ్ నగర్, మేదర్ బస్తీ వ్యాపార కూడళ్ల అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ప్రకటించింది. గురువారం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ప్రతినిధులు లక్ష్మీ నగర్ రోడ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొదట విడుత డిఎంఎఫ్టి నిధులు రూ.10 కోట్ల ను మంజూరు చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ,మేదరీ బస్తి ప్రాంతాల్లో సుందరీకరణ కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను కోరగా డిఎంఎఫ్టి నిధుల నుండి దాదాపు రూ.40 కోట్ల మంజూరు అయ్యాయని తెలిపారు. గత ఎన్నికల్లో వ్యాపారులకు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రూ.10 కోట్ల పూర్తిగా ప్రధాన వ్యాపార కూడళ్ల సిసి రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రంగారెడ్డి, శేఖర్ ,విజయ్, రవి, రామగుండం కార్పొరేషన్ 42 వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ రామగుండం కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్ ఏఈ ఈషాబాద్ పాల్గొన్నారు.





## ఘనంగా సేవాలాల్ మహారాజ్
# జయంతి వేడుకలు

రుద్రంగి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ జంజారాల అభివృద్ధికి సేవా లాల్ చేసిన కృషిని కొనియాడారు..యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక సేవాలాల్ మహారాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్, చిన్న, రాజు, దేవ, లింగం, దేవా, గణేష్, దేవా, రమేష్, శంకర్, తిరుపతి, శ్రీనివాస్, రవి, లక్ష్మణ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల కోసం భార్య బిడ్డలతో భిక్షాటన కౌశిక్ రెడ్డికి మాట్లాడే అర్హత లేదు

### పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి

హుజరాబాద్ / ప్రజా జ్యోతి : ఓట్ల కోసం భార్య బిడ్డతో భిక్షాటన చేయించి ఎన్నికల్లో గెలిచావని పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాద రణ మైన ఆరోపణలు చేస్తే ఊరుకునేలేదని భౌతిక దాడులు చేయడానికి తాము సిద్దమైన అని ఆయన అన్నారు. ఇంట్లో గౌరవంగా బ్రతకాల్సిన గృహినితో బిక్షాటన చేయించిన నీకు ఇతరులపై విమర్శలు చేసే అర్హత లేదని తెలిపారు. ఎన్నికల ముందు నీ పరిస్థితి ఏ విధంగా ఉందో ఇప్పుడు ఏ విధంగా ఉందో హుజురాబాద్ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి చచ్చిపోతానని బెదిరించడం వల్లే నీకు ఓట్లు వేశారు కానీ నీ మీద అభిమానంతో కాదని స్పష్టం చేశారు. నీ గెలుపు కోసం నీవు చేసిన నీచపు రాజకీయాలను ప్రస్తావిస్తే మంత్రిగారిపై అసత్యపు ఆరోపణ చేయడం సిగ్గుచేటని అన్నారు. నువ్వు మాట్లాడిన మాటల్లో నిజం ఉందా అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడాల్సినపోయి మంత్రులపై అవాక్కులు చేవాక్కులు మాట్లాడడం సరి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షురాళ్ళు పుష్పలత, లావణ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అప్సర్, నాయకులు కిరణ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాల పరిమితి తగ్గించి జూనియర్ అధికారులకు పదోన్నతి కల్పించాలి

రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) : కోల్ ఇండియా మాదిరి సింగరేణి సంస్థలో కూడా అధికారుల పదోన్నతిలో కాలపరిమితిని తగ్గించి జూనియర్ అధికారులకు పదోన్నతి కల్పించాలని గురువారం ఆర్జీ-3, ఏపిఏ ఏరియాల ఇంటర్నల్ అండర్ మేనేజర్లు ఇంజనీరర్లు వెల్ఫేర్ ఆఫీసర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్. వెంకటరమణ కి వినతి పత్రం అందజేశారు. 2007 నుండి కోల్ ఇండియా లో ఇంటర్నల్ అండర్ మేనేజర్లు, ఇంజనీరర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లకీ సంవత్సర కాలం పూర్తికాగానే ఇ-2 నుండి ఇ-3 కి పదోన్నతి కల్పిస్తున్నారని, కానీ సింగరేణి లో ఇ-2 నుండి ఇ-3 కి మూడు సంవత్సరాల కాలపరిమితో పదోన్నతి కల్పిస్తూన్నారని అవేదన్ వ్యక్తం చేశారు. కోల్ ఇండియా మాదిరి సింగరేణి సంస్థలో కూడా అధికారుల పదోన్నతిలో కాలపరిమితిని తగ్గించి పదోన్నతి కల్పించాలని ఈ సంధర్బంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్లు అండర్ మేనేజర్లు, ఇంజనీర్లు A నర్సింహమూర్తి, T.కుమారస్వామి, Sk షరీఫ్ , పిట్టల రమేష్ , కేత అనిల్ కుమార్ , విజయ్ కుమార్ సోనీ , కోట రమేష్ , N క్రాంతి కుమార్, వినోద్ రావు , అశోక్ రెడ్డి , అనుంతుల శ్రీనివాస్ , K రవి , S రమేష్ , CH సంజయ్ ,అజయ్ , వెంకటేశం , కృష్ణమూర్తి , శ్రీధర్ ,పి రాజేశం లు పాల్గొన్నారు.



# వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు

### వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్తు తీగలను ఏర్పాటు చేసి వన్యప్రాణుల, ప్రజల ప్రాణాలకు విఘాతం కలిగిస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తాం. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో అడవి జంతువులను వేటాడటానికి విద్యుత్తు తీగలను అమర్చిన, పంట పొలాల కోసం వ్యవసాయ పొలాల వద్ద ఎవరైనా వ్యక్తులు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. గడిచిన వారం రోజులలో జిలాల్లో ఇలాంటి సంఘటనలు ఎల్లారెడ్డిపేట్, కొనరావుపేట్,రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు కావడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు పదే పదే పునరావృతం అవుతే పిడి యాక్ట్ లు నమోదు చేయడం జరుగుతుందని,గతంలో కొనరావుపేట్ మండలంలో వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చి వ్యక్తి మృతికి కారణం అయిన వ్యక్తి పై పిడి యాక్ట్ అమలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.వన్యప్రాణుల వేట కోసం,పంట పొలాలను వన్యప్రాణుల నుండి కాపాడటం కోసం కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాల్లో పనులకు వెళ్లే రైతులు,జంతువులు షాక్ నకు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది.జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పిడి యాక్ట్ అమలు అమలు చేయడం జరుగుతుందని,గతంలో కొనరావుపేట్ మండలంలో విద్యుత్ తీగలు అమర్చి వ్యక్తి మరణానికి కారణం అయిన వ్యక్తి పై పిడి యాక్ట్ అమలు చేయడం జరిగిందన్నారు. 1.ఎల్లారెడ్డిపేట్ మండలం పదర గ్రామానికి చెందిన దొంతరవేణి విజయ్,కుర్ర భాస్కర్ అనువారు ఇద్దరు కలిసి కరెంటు వైర్ తో విద్యుత్ కనెక్షన్ తీసుకొని మానేరు నది చెక్ డ్యాంలో చేపలు కరెంట్ షాక్ ద్వారా చేపలు పడుతున్నారని ఇరువురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది. 2. రుద్రంగి గ్రామానికి చెందిన గుగు లోతు తిరుపతి తండ్రి నందా అను వ్యక్తి తన పంటచేను వద్ద అడవి జంతువుల వేట కొరకు పెట్టిన విద్యుత్ కంచకు తగిలి గుగులోతు హరిసింగ్ యొక్క గేదె మృతి చెందడం జరిగింది. హరిసింగ్ పిర్యాదు మేరకు అక్రమంగా తన పంట పొలం వద్ద విద్యుత్ కంచెను ఏర్పరచిన గుగులోత్ తిరుపతిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరి గింది. 3.కొనరావుపేట్ మండలం మర్రిమా డ్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి యొక్క గేదె గ్రామ శివారులోని పంటలోలాల వద్ద పశుగ్రాసం మేస్తుండగా ప్రమాదవసస్తూ నాటు బాంబు పేలి గేదె గాయపడుతుంది. ఈ సంఘటనపై కొనరావుపేట్ ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పట్టడం జరిగింది.ప్రజా నివాస ప్రాంతా ల్లో ఎలాంటి అనుమతులు లేకుండా,లైసెన్స్ లేకుండా జెలాటిన్ స్టిక్స్,పేలుడు పదార్థాలు నిల్వ ఉంచుతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. జెలాటిన్ స్టిక్స్, పేలుడు వంటి పదార్థాలు ఎవరైనా నిల్వ ఉంచుకున్న, ఎవరి దగ్గరైన అయిన ఉన్నాయన్న సమాచారం ఉన్న డయల్ 100 కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అదించాలని సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతున్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర







### సీనియర్లు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలి రామగుండం సీపీ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 15: విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర అని రామగుండం సీపీ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్.అన్నారు గురువారం గోదావరిఖని లోని మెడికల్ కాలేజీ లో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో సిపి ఉన్నారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సుకు హాజరైన సుమారు 400 మంది విద్యార్థుల చేత యాంటీ ర్యాగింగ్పై ప్లెడ్జ్ చేయించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. బాధ్యతలు తీసుకున్న రోజునే మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన తనను కలిపివేసిందని, వెంటనే మెడికల్ కళాశాల విద్యార్థులకు కౌన్సిలింగ్, సలహాలు ఇవ్వడం కాకుండా, భవిష్యత్తులో ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించరించాలి అనే ఉద్దేశంతో కార్యక్రమం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచు కుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సీపీ సూచించారు. రామగుం డం పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యం లో ర్యాగిం గ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తామన్నారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యా ర్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నా రు. విద్యార్థులు తమ జూనియర్‌లను సోదరులుగా, గైడ్ లాగా, పెద్ద మనిషి లగా, ఉంటూ వారికి అండగా ఉండా లని, వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించా రు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని సీపీ పేర్కొన్నారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలలో ప్రత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని కళాశాలలో షీ టీమ్ బృందాలు మఫ్టిల్లో తిరుగుతూ, బాడీ కెమెరాలతో రికార్డ్ చేస్తూ నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఇలాంటి ఆకతాయి పనులు గాని ర్యాగింగ్, ఈవ్ టిసింగ్ వంటి చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డేగ కళ్ళతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. సీపీ పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి "ర్యాగింగ్ అనేది నేరం" అనే వార్నింగ్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డా.ఎం.చేతన ఐపీఎస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.హిమబిందు సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్దపల్లి సెషన్స్ కోర్టు ఎం.జ్యోతి , పెద్దపల్లి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నుండి చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ కమలాకర్ పెద్దపల్లి సిడిపిఓ, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, షీ టీం ఎస్సెలు రాజేంద్రప్రసాద్, హైమ, గోదావరిఖని వన్ టౌన్ ఏస్సెలు శరణ్య సుగుణాకర్, స్వామి, షీ టీమ్ సభ్యులు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు

కోరుట్ల ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి) : కోరుట్ల పట్టణంలో గల బంజారా కాలనీలో సంతు సేవాలాల్ విగ్రహం దగ్గర గురువారం బంజారా నాయకులు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహిస్తూ సంత్ సేవాలాల్ చేసిన సేవలను కొనేయాడుతూ గిరిజన జాతికి చెందిన సేవాలాల్ తన బంజారా బిడ్డలు, కొండలు,గుట్టల ప్రక్కన బ్రతుకుతున్న తన జాతి బిడ్డలను ఏకతాటిపై తేవడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడన్నారు. తన జీవితం మొత్తం పెళ్లి చేసుకోకుండా తన జాతిని ఐక్యమత్యం చేసిన గొప్ప నాయకుడాని పేర్కొన్నారు. మా జాతి బిడ్డలకు ఆదర్శంగా నిలిచారన్నారు. కోరుట్ల పట్టణంలో గల బంజారా కాలనీలో ఘనంగా ఆటపాటలతో సంతు సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు దయ్య రఘు, బహుజన నాయకులు గోరుమంతుల సురేందర్, బంజారా నాయకులు పూల్ సింగ్, జి జి నాయక్, వెంకటరాములు, లక్ష్మణ్, శంకర్, మహిళలు లింభా బాయ్, రాజు భాయ్, శారద, సుపన, రూప, మమత, సేవంత, అమృత, నర్సి భాయ్, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.





### రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసిన

## సింగరేణి ఆర్జీవన్ జిఎం అర్

గోదావరిఖని, ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి) అర్జి1 జిఎం చింతల శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ను కలిశారు. ఇటీవల నూతనంగా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనను జిఎం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు. సిపిని కలిసిన వారిలో జీఎం తో పాటు ఏరియా ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి ఉన్నారు.

## 22వ వార్డులో గృహ జ్యోతి కార్యక్రమం

### పాల్గొన్న విద్యుత్ అధికారులు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీల్లో భాగంగా వినియోగ దారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుంది. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని కోదండ రామాలయం 22వ వార్డులో విద్యుత్ అధికారులు లైన్ మెన్ రాపల్లి కుమార స్వామి, జూనియర్ లైన్ మెన్ గుండెల సంజీవ్ ఆధ్వర్యంలో గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా వాడు ప్రజల నుండి సమాచారాన్ని సేకరించి అబ్ గ్రేడ్ చేస్తున్నట్లు వారి తెలిపారు. ఇందులో భాగంగా వాడు ప్రజలు వారి వారి పత్రాలను అధికారులకు చూపించి వారి ఇండ్లకు సంబంధించిన విద్యుత్ మీటర్లను అప్ గ్రేడ్ చేసు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో పలువు విద్యుత్ అధికా రులు పాల్గొన్నారు.

### ముత్యాల పోచమ్మ తల్లికి

## మొక్కులు చెల్లించుకున్న మహిళా భక్తులు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని 24 వార్డులో గల ముత్యాల పోచమ్మ తల్లి ఆలయంలో గురువారం వేకువజామున నుండి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చలి బోనాలు సమర్పిం చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం ముత్యాల తల్లి పోచవ్వ అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆయా వాడల నుంచి పోచమ్మ తల్లిని దర్శించుకోవడానికి బారులు తీరారు.

## రిక్వెస్ట్ బస్ స్టాప్ షెడ్డు ఏర్పాటు చేయాలి

కొడిమ్యాల,ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి):మండలంలోని తిర్మ లాపూర్ గ్రామ పంచాయితీ అనుబంధ గ్రామమైన పోతారంలో రిక్వెస్ట్ బస్ స్టాప్ షెడ్డు ఏర్పాటు చేయాలని ప్రత్యేక అధికారికి గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు.



# గ్రామ ప్రజల సంక్షేమమే మాజీ సర్పంచ్ దంపతుల లక్ష్యం

**విద్యార్థినిల పేరు మీద ఎల్ఐసి పాలసీలు**
**గతంలో స్కూల్ వ్యాన్, అంబులెన్స్ సౌకర్యం**
**సొంత నిధులతో గ్రామస్తులకు సేవలు**
**అభినందిస్తున్న గ్రామ ప్రజలు**
**మాజీ సర్పంచ్ కోడిగూటి శారద - ప్రవీణ్**





జమ్మికుంట,ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఇచ్చే నిధులు ఆశపడ కుండా తన సొంత ఆస్తులను దార దత్తం చేసుకుంటూ గ్రామపంచాయతీ పరిధిలోని శాలపల్లి– ఇంద్రనగర్ ప్రజలకు సేవలు అందించే లక్ష్యంతో గురువారం హుజురాబాద్ మండలం శాలపల్లి– ఇంద్రనగర్ మాజీ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్ గ్రామంలో చదు వుతున్న 30 మంది బాలికల పేరు మీద గొప్ప పథకాన్ని ప్రారంభించామని తెలిపారు..... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలపల్లి – ఇందిరా నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువు తున్నటువంటి 30 మంది బాలికలకు ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీని ఒక్కొక్కరికి 5500 కాగా మొత్తము 1 లక్ష 65 వేల రూపాయలు చెల్లించి ప్రతి ఒక్క బాలికకు తన సొంత డబ్బు తో పాలసీలను తీసుకొని కొంతమంది విద్యార్థులకు ఎల్ఐసి బాండ్లను అందించారు. మిగిలిన విద్యార్థినీలకు మార్చి 5 లోపు ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీని బాండ్స్ అందజేస్తానని తెలిపారు.. ఈ పాలసీ ద్వారా విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్యను అభ్యసించ డానికి నిరుపేదలైన తల్లిదండ్రులు చదివించని యెడల ఈ ఎల్ఐసి పాలసీ ద్వారా భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించడానికి ఉపయోగపడుతుంద న్నారు.. అంతేకాక 21 సంవత్సరాల తర్వాత ప్రతి విద్యార్థికి సుమారు 2 లక్షల 80 వేల నగదు ఎల్ఐసి నుండి వస్తుంది అని తెలిపారు.. ఈ 30 మంది బాలిక లకు ప్రతి ఏటా తానే ప్రీమియం చెల్లిస్తానని తెలి పారు..గతంలో గ్రామ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడం కోసం సొంత డబ్బులతో అంబులెన్స్ కొనుగోలు చేసి రోగులకు ఉచిత సేవలు అందిస్తున్నారు.. నిరుపేద ఆడపడుచుల వివాహాలకు పుస్తె మట్టెలు అందించడం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నారు.. నిరుపేదలు ఎవరైనా జీవనం కొనసాగిం చడానికి ఇబ్బందిగా ఉందని ఇంటి వైపు వెళితే వారికి కావలసిన బియ్యాన్ని కూడా అందించి బాసటగా నిలు స్తున్నరాని మాజీ సర్పంచ్ దంపతులను గ్రామపంచా యతీ పరిధిలోని ప్రజలు వారి సేవలను కొనియాడుతు న్నారు.. కొన్ని కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం కంటే సర్పంచ్ ఏ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ ప్రజల కోసము డబ్బుకు వెనకాడకుండా సేవలను అందిస్తున్నా రని అభినందించారు.. శాలపల్లి ఇంద్రనగర్ ప్రధాన రహదారిపై నేతన్న విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలను కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేసి నేతన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతిన రోజున అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ముహూర్తం ఖరారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలే చేయ లేని పనులను ఒక సర్పంచిగా తన స్థాయికి మించి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రతిని ధిని చూసి రాష్ట్ర నాయకులు నేర్చుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న మాజీ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎల్ఐసి ఏజెంట్ గద్దల శ్రీనివాస్, విద్యార్థినిల కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడటంలో సీపీఆర్,ప్రథమ చికిత్స కీలకం

**జిల్లా సిబ్బందికి, బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ సిబ్బందికి**
**సీపీఆర్, ప్రథమ చికిత్స & బేసిక్ లైఫ్ సపోర్ట్**
**ప్రోగ్రామ్ పై శిక్షణ**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





సిరిసిల్ల టౌన్:ఫిబ్రవరి15(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో బేపస్ రోడ్డు కే-కన్వెన్షన్ హాల్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి,బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బందికి సీపీఆర్,ప్రథమ చికిత్స & బేసిక్ లైఫ్ సపోర్ట్ దాని ప్రాముఖ్యత పై మెడి లైఫ్ హాస్పిటల్ మంచిర్యాల,రేనే హాస్పిటల్ కరీంనగర్ నిపు ణులైన డాక్టర్స్ చేత శిక్షణ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. చాలా సార్లు, తక్షణ సౌకర్యాలు లేక సహాయం లేకపోవడం వల్ల రోడ్డుపై అకస్మాత్తుగా గుండెపోటు కారణంగా ప్రజలు మరణిస్తున్నారు. ఇలాంటి సమయాల్లో, బాగా శిక్షణ పొందిన, బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ సిబ్బంది, పోలీసు అధికారులు నిజంగా ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయపడగ లడు.దీన్ని దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం జిల్లాలో ఉన్న సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,మరోసారి జిలాల్లో పని చేస్తున్న సిబ్బందికి, పెట్రో కార్,బ్లూ కోల్ట్ సిబ్బందికి మెడి లైఫ్, రేనే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రెండవ దశ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి సిపిఆర్,ప్రథమ చికిత్స, బేసిక్ లైఫ్ సపోర్ట్ గురించి తెలుసుకుంటే విధినిర్వహణలో భాగంగా సామాన్య ప్రజలకు మెడికల్ ఎమర్జెన్సీలు సంభవించినప్పుడు సాధ్యమైనంత వరకు వారి ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయిన్నారు.శిక్షణ కార్యక్రమంలో మొదట బొమ్మపై లైఫ్ సపోర్ట్ స్కిల్స్ గురించి డాక్టర్స్ ప్రాక్టికల్ గా చేసి చూపించారు. మళ్ళీ సిబ్బంది తో కూడా చేపించడం జరిగింది. సిబ్బంది ఉత్సాహంగా తమ నైపుణ్యాలను ప్రదర్శించారు మరియు సిబ్బంది టెక్నిక్ లు నేర్చుకోవడంలో, పాటు సందేహా లను నివృత్తి చేసుకోవడం జరిగింది. ఎస్పీ వెంట అధనవు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, డాక్టర్లు కుమారస్వామి, దీక్షిత్, వంశీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**
**మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన**
**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) : పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముందుగా స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిసరా లను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్హెచ్ వో, రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ను పరిశీలించారు. 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు.. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులకు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడె క్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నా యని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగ తనాలు జరగకుండా చూసుకో వాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహిం చాలని, సిబ్బంది తమకు కేటా యించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదు లలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిం చాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్యామ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

రాయికల్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాయికల్ పట్టణానికి చెందిన గట్టుపెల్లి రాంబాబు చికిత్స కోసం 1996–97 పదవ తరగతి స్నేహితులు రూ.1లక్ష 500 ఆర్థిక సాయాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందించారు.తోటి మిత్రుడు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆర్థిక సాయం అందించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులకు రాంబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మచ్చ శేఖర్, రాచర్ల ఆంజనేయులు,సిలివేరి సురేష్, భూమి మహేష్,సాంబారు శ్రీనివాస్,బెజ్జంకి హరికృష్ణ, కడార్ల శ్రీనివాస్,మంద రమేష్,వాసం శివకుమార్,పురెల్లి శ్రీనివాస్,రాజేశం,బసవ రాజు,శ్రీపతి సత్తయ్య,మారంపల్లి రమేష్,బండి రామకృష్ణ, మ్యాకల నరేష్,మచ్చ కృష్ణ,పడాల రమేష్, పిన్నం శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



రాయికల్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో క్రీ శే ఎంబారి గంగారెడ్డి లక్ష్మి గార్ల స్మారకార్థం వారి కుమారుడు తాజా మాజీ వార్డు సభ్యులు ఎంబారే సురేష్ విలేజ్ లెవెల్ టోర్నమెంట్ నిర్వహించగా బేస్తవారం రోజున ముగిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం డాక్టర్ గురువారెడ్డి,డాక్టర్ మల్లారెడ్డి లు హాజరయ్యారు రన్నర్ విన్నర్ విజేతలకు మేమేంటోలు అందజేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల చెడుదారులు పట్టకుండా ఉంటారని అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు చేసి గ్రామానికి మంచి పేరు తేవాలని వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని క్రీడలు ఆడడం వల్ల మానసిక ఒత్తిడి దూరమై ఆరోగ్యంగా ఉంటారని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడలు ఆడడం వల్ల బిపి, షుగర్ లాంటి వ్యాధులు రాకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు అనంతరం ఇద్దరు డాక్టర్లు వివేకానంద స్పోర్ట్స్ క్లబ్‌కు 30 వేల రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అలాగే సామాజిక సేవకుడు మున్నా మాట్లాడుతూ యువత రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు అనంతరం సామాజిక సేవకుడు మున్నకు డాక్టర్ రేట్ వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎద్దండి భూమారెడ్డి, గోపి మాధవి రాజారెడ్డి, పునుగోటి వెంకటేశ్వరరావు,మంద రవి, పోరండ్ల రాజారెడ్డి, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా వాసి ఎంపిక.

సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకంపేట కు చెందిన విద్యార్థి కుల్ల అశ్విత రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ సబ్ జూనియర్ విభాగంలో 9 వ, తరగతి చదువుతున్న కుల్ల అశ్విత ఫిబ్రవరి 16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లాలోని మల్లారెడ్డి గూడెంలో జరిగే 33 వ, సబ్ జూనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అశ్విత ను మండల విద్యాధికారి దూస రఘుపతి, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు పోలాస మల్లేశం, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. ఎస్. తిరుపతి, కౌన్సిల్ కల్లూరి రాజు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేయాలి

**మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల క్రైమ్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) : పోలీస్ స్టేషన్ కు వచ్చి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.గురువారం మేడిపల్లి మండలంలో నీ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు.5S అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీ.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ శ్యామ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు

# కిషన్ మోర్చా కార్మిక సంఘాలు ఇచ్చిన భారత్ బంద్‌లో కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలి

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి) : ఏఐసీసీఆదేశాల మేరకు సంయుక్త కిషన్ మోర్చా కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బందులో భాగంగా అన్ని మండలాలలోని కాంగ్రెస్ మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరు మహేందర్ రెడ్డి మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు జెట్టిలింగంలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు దేశవ్యాప్తంగా మోడీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక విధానాల వల్ల రైతులు, కార్మికులు నష్టపోతున్నారన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం, అని చెప్పి రైతుల మీద కేసులు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని వారు




పేర్కొన్నారు.. ఇప్పుడు ఢిల్లీ చుట్టూ భారీ గేట్లు ముండ్ల కంచెలతో పాటు రైతుల వాహనాలు రాకుండా రోడ్లమీద కీలాలు ,పెట్టి ఉద్యమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నాడు. నిన్న రైతుల మీద భాష్ప వాయువు ప్రయోగించి రైతుల మీద దాడులు చేస్తున్నారు. బిజెపి వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని కుట్ర చేస్తుందన్నారు .ఈ సందర్భంలో బిజెపి రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ రైతులకు మద్దతుగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రేపు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ నుండి ఆర్ డి ఓ ఆఫీస్ వరకు జరిగే ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో పట్టణ, బ్లాక్, మండల అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జిల్లా సేవల అధ్యక్షులు అందే మారుతి ,కిసాన్ సెల్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ,సంతోష్ రెడ్డి ,మెట్ పల్లి సహకార సంఘం ఉపాధ్యక్షులుసంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మన పల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు యుయస్పిసి మద్దతు

**నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి విధులకు హాజరు.**

సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బందుకు మద్దతుగా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) సంపూర్ణంగా బలపరుస్తున్నది. కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలతోపాటు మధ్యతరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవు, ఉద్యోగ భద్రత లేదు. ఏళ్ళ తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారు. గత పదేళ్ళలో ఆదాయపన్ను స్లాబులను సవరించలేదు, రాయితీ మొత్తాన్ని పెంచలేదు. అన్ని వస్తువులపై జిఎస్టీ వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పించారు. రైతులు, కార్మికుల సమస్యలతో పాటు ఆదాయపన్ను శ్లాబులు సవరించాలని, రాయితీ పరిమితిని పెంచాలని, సిపిఎస్ & పిఫ్ఆర్డిఏలను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని, ఎన్పిఐ–



2020 ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు పురుషోత్తం దాసరి రవీందర్ శ్రీహరి లక్ష్మయ్య సమ్మయ్య దేవత ప్రభాకర్ నశీరుద్దీన్ సాంబయ్య అజయ్ లింగమూర్తి వెంకటేష్ నారాయణ ఫాతిమా సంధ్యారాణి నీరజ సరిత రజిత పాల్గొన్నారు.

# ఎంపీడీవోను సత్కరించిన మాజీ సర్పంచ్ కాయిత రాములు



ప్రజా జ్యోతి పీబ్రవరి 15 సైదాపూర్ మండలం ఇటీవల పెద్దపెల్లి జిల్లా అంతర్గాం ఎంపీడీవో గా పనిచేసి బదిలీపై సైదాపూర్ మండలానికి వచ్చిన ఎంపీడీవో యాదగిరిని మాజీ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి , లస్మన్నపల్లి సర్పంచ్ కాయిత రాములు గురువారం కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లస్మన్నపల్లి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా చూడాలని, మారుమూల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేయాలని ఆయన ఎంపీడీవోను కోరారు. గ్రామాల్లో మళ్లీ సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు ఆయా గ్రామాల్లో తాజా మాజీ సర్పంచ్ల సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్ల సహకారం తీసుకోవాలని కోరారు. తాను కోరిన సమస్యలపై ఎంపీడీవో యాదగిరి సానుకూలంగా స్పందించినట్లు మాజీ సర్పంచ్ కాయిత రాములు తెలిపారు.